క్లుప్తంగా

పింగళి వెంకయ్యకు నివాళి



భట్టిప్రోలు: జాతీయ పతాక రూప శిల్పి, స్వాతంత్ర్య సమర యోధుడు పింగళి వెంకయ్య జయంతి పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ జలజ, ఈవోపీఆర్డీ టి.ఉషారాణి, స్త్రీ నిధి ఏజీఎం నాగబాబు, సీసీలు హనోకు, సాంబయ్య, రజని, సిబ్బంది పాల్గొన్నారు.

ఐసీయూలో ఉన్న వ్యక్తికి పింఛను అందజేత



భట్టిప్రోలు: భట్టిప్రోలుకు చెందిన భూపతి నాంచారయ్య అనారోగ్యంతో బాధపడుతూ తెనాలి వైద్యశాలలో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు ఆదేశానుసారం బిల్ కలెక్టర్ డి. శేషిరెడ్డి శుక్రవారం వైద్యశాలకు వెళ్లి పింఛన్ నగదు అందజేశారు.

రేపు జన విజ్ఞాన వేదిక 18వ వార్షిక సభ

చెరుకుపల్లి: జనవిజ్ఞాన వేదిక 18వ వార్షిక సభ(జిల్లా ప్లీనరి) ఈ నెల 4న నిర్వహించడం జరుగుతుందని జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు కాటూరి నాగేశ్వరరావు తెలిపారు. గుళ్ళపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా ఉమ్మడి గుంటూరు జిల్లా జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షుడు ఎంఎల్సీ కేఎస్ లక్ష్మణరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని విద్యావేత్తలు, సైన్సుపై ఆసక్తి గలవారు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని, సభను విజయవంతం చేయాలని నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో బాదావత్ సాంబయ్య నాయక్, కుంచా రాంమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీతోనే సామాజిక వర్గాల అభ్యున్నతి



రేపల్లె రూరల్: అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలన సాగుతోందని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బేతపూడి వెంకటేశ్వరరావు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సెంటరులో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి, మాట్లాడారు. ప్రధాని చొరవతోనే ధర్మాసనం వర్గీకరణకు ఆమోదం తెలిపిందన్నారు. వర్గీకరణ అమలైతే ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి సమాంతరంగా జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యాక్రమంలో బీజేపీ నాయకులు పిన్ని సాంబశివరావు, లీల పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ



బాపట్ల: విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎంఈఓ నిరంజన్ ఆకాంక్షించారు. యంగ్ మెన్ వైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు నాళం నరేష్ ఆధ్వర్యంలో ఇస్లాం పేటలో అజాద్ ఎలిమెంటరీ స్కూల్ నందు విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు, జామెంట్రీ బాక్స్‌లు, ఎగ్జామినేషన్ పేపర్స్ ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ నిరంజన్ మాట్లాడుతూ నాళం నరేష్ ఆధ్వర్యంలో ఏటా విద్యార్థులకు సహాయం అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జి. ప్రసాదరావు, బి. శివరామకృష్ణ, మారం మణి, బొమ్మిశెట్టి వెంకట శివవరప్రసాద్, ఇమ్మడిశెట్టి రాము, రాజు, సుజిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్‌లో చోరీ

తెనాలిరూరల్: స్థానిక చెంచుపేటలోని ఓ అపార్ట్‌మెంట్‌లో చోరీ జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం ఈద్గా సమీపంలోని అపార్ట్‌మెంట్‌లో నివసించే వారు తిరుపతి వెళ్లారు. శుక్రవారం ఉదయానికి వీరి ఫ్లాట్ తలుపులు తీసి ఉండడాన్ని గమనించిన అపార్ట్‌మెంట్ వాసులు ఫ్లాట్ యజమానురాలు సుజాతకు సమాచారమందించారు. పెద్ద మొత్తంలో బంగారం, వెండి అపహరణకు గురైనట్టు భావిస్తున్నారు.

తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం

వెల్లటూరు(భట్టిప్రోలు): చిన్నారులు తల్లిపాలు ఇవ్వడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని అమృతలూరు ప్రాజెక్ట్ సీడీపీవో విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం వెల్లటూరు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొంత మంది తల్లి పాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తమ అందం తగ్గిపోతుందనే అపోహను వీడాలని సీడీపీఓ కోరారు. ఏసీడీపీవో విజయరాణి, ఏఎన్ఎం అనూష, మహిళా పోలీస్ ఆనందలక్ష్మి, అంగన్‌వాడీ సెక్టార్ లీడర్ గృహలక్ష్మి, కార్యకర్తలు పాల్గొనఆనరు. పల్లెకోనలో తల్లిపాల ఆవశ్యకతను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఫజురున్నీసా తెలియ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సూర్యలక్ష్మి, మంగమ్మ, సంధ్యారాణి పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

చెరుకుపల్లి: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమని ఐసీడీఎస్ గూడవల్లి సెక్టార్ సుపర్‌వైజర్ ఎం.గౌరి అన్నారు. శుక్రవారం గూడవల్లి పంచాయతీ కార్యాలయం వద్ద తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ అనుపమ, ఏఎన్‌ఎంలు వాణి, అనూషా, అంగన్‌వాడీ కార్యక్షలు సంతోష్ కుమారి, ఎస్కే ఫరీ మున్నిసా, నాగజ్యోతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం..

నిజాంపట్నం (రేపల్లె రూరల్): తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ పల్లపట్ల సెక్టారు సూపర్‌వైజర్ బి.జ్యోతిలక్ష్మి అన్నారు. నిజాంపట్నం మండలం ప్రజ్ఞం హైస్కూలులో గర్భిణులు, కిశోర బాలికలకు శుక్రవారం అవగామన కార్యక్రమం నిర్వహించారు. అప్పుడే పుట్టి బిడ్డకు తల్లి విధిగా ముర్రుపాలు పట్టించాలన్నారు. ఉపాధ్యాయులు అన్నపూర్ణ, పద్మ, ఏఎన్ఎం ఫిరోజ్, జీఎంఎస్‌కే అనిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

పేరలి(కర్లపాలెం): పేరలి గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు శుక్రవారం గర్భిణులకు, తల్లులకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.బుజ్జమ్మ, సీహెచ్ జయశ్రీ, వి.లలితకుమారి, పి.వెంకటేశ్వరి, కె.లావణ్య, మహిళా పోలీస్ హేమాశ్రీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిపాల అవశ్యకతపై అవగాహన

నగరం: తల్లి పాల అవశ్యకతపై గర్భిణులకు, బాలింతలకు అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ ఎల్.మంజుల తెలిపారు. శుక్రవారం నగరంలో తల్లిపాల అవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు.

బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు శ్రేష్ఠం

కొల్లూరు : పుట్టిన బిడ్డ ఆరోగ్య వంతంగా ఉండాలంటే తల్లిపాలే శ్రేష్ఠమని కొల్లూరు పీహెచ్‌సీ వైద్యురాలు సంధ్య అన్నారు. శుక్రవారం అనంతవరంలో తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులకు, బాలింతలకు ఆమె అవగాహన కల్పించారు. దోనేపూడి, కొల్లూరు కేంద్రాలలో తల్లిపాల వారోత్సాలను సూపర్‌వైజర్లు నగ రాజకుమారి, విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏఎన్ఎం పీఎస్‌టీ కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇందిర, పద్మ, అరుణ జ్యోతి, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వేమూరులో తల్లిపాల వారోత్సవాలు

వేమూరు: తల్లి పాలల్లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ బి.శాంతి శ్రీ అన్నారు. మండల కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు.

తల్లి పాల వారోత్సవాలు

చుండూరు(వేమూరు): తల్లులు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు ఇవ్వాలని వేటపాలెం పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ పోలే కోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సీనియర్ ఏఎన్ఎం నళిని, కార్యకర్త అన్నపూర్ణ, ఆశ కార్యకర్తలు సునీత, రాణి పాల్గొన్నారు.



పేరలిలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ



తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న సూపర్‌వైజర్ జ్యోతిలక్ష్మి



అనంతవరంలో అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు సంధ్య



వెల్లటూరులో మాట్లాడుతున్న సీడీపీవో విజయలక్ష్మి



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ మంజుల

శాకంబరి అలంకరణలో ఎల్లారమ్మతల్లి



శాకంబరి అలంకారంలో ఎల్లారమ్మతల్లి

వెల్లటూరు(భట్టిప్రోలు): మండలం వెల్లటూరు గ్రామంలోని గొడపాలెంలో కొలువైన వాకా వారి కుల దైవమైన శ్రీఎల్లారమ్మతల్లిని శుక్రవారం శాకంబరిగా అలంకరించారు. గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ, కట్లమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవార్లకు వార్షికంగా వాకా వారి ఆడపడుచులు ఆషాఢ సారెను ఊరేగింపుగా తీసుకెళతారు. పోతురాజుస్వామి, అశ్వథ్ మహా వృక్షం, కట్లమ్మ తల్లి పరివార దేవతలకు సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు వాకా భద్రయ్య, వాకా వెంకటనారాయణ, వాకా అంకమ్మ, ఆరేపల్లి సుధాకర్, వాకావారి ఆడపడుచులు పాల్గొన్నారు. స్థానిక కట్లమ్మ తల్లి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా హిందూ సాంప్రదాయ ప్రకారం వెల్లటూరు సమరసత సేవా ఫౌండేషన్ మహిళా కన్వీనర్ నంబూరి పద్మజ మహిళలకు గోరింటాకు పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్ రేపల్లె కన్వీనర్ క్రాప రవి కుమార్, పాల్గొన్నారు.



కట్లమ్మ తల్లి పరివార దేవతల సన్నిధికి ఊరేగింపుగా వెళుతున్న భక్తులు

పైడమ్మకు ఆషాఢం సారె సమర్పణ

పవిత్ర ఆషాఢ మాసం పురస్కరించుకుని ఐలవరం గ్రామ దేవత పైడమ్మ వారికి గ్రామస్తులు శుక్రవారం ఆషాఢం సారె తీసుకెళ్లారు. అమ్మవారికి చీరె, సారె సద్ది నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మహిళలు, భక్తులు పుర వీధుల్లో జై మాతా.. జైజై మాత, జై దుర్గా జైజై దుర్గా నామస్మరణతో శోభాయాత్ర నిర్వహించారు. ఎస్ఎస్ఎఫ్ బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, ఎస్ఎస్ఎఫ్ గ్రామ మహిళా కన్వీనర్ వాణి, శివ శంకరరావు సిద్ధాంతి, వెంకటేశ్వర్లు, తాండవ కృష్ణ, విజయలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

తెలుగు వారి కీర్తి పింగళి



బాపట్ల: ప్రస్తుతం పారిస ఒలింపిక్స్‌లో తెలుగు వాడు రూపొందించిన త్రివర్ణ పతాకం రెప రెప లాడుతోందని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టరు పి.సి.సాయిబాబు పేర్కొన్నారు. పింగళి వెంకయ్య 148వ జయంతి సందర్భంగా రైల్వే స్టేషన్ వద్ద ఆయన విగ్రహానికి నివాళి అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పతాకానికి రూపకల్పన చేసి, తెలుగు వారి ఖ్యాతిని అంతర్జాతీయంగా ఇనుమడింపజేసిన పింగళి వెంకయ్య భావితరాలకు ఆదర్శనీయులన్నారు. 1913లో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభలో ఆయన పాల్గొనడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో ఏవీవీ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ఎం.నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు ఉమా మహేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

కొల్లూరు : ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఇరువురు తీవ్ర గాయాల పాలైన ఘటన కొల్లూరు సమీపంలో విజయవాడ-రేపల్లె కరకట్టపై శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. విజయవాడకు చెందిన లాజర్, కోటి రేపల్లె సమీపంలో ఉన్న చేపల చెరువులను పరిశీలించేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. కొల్లూరు సమీపంలో కోతలకు గురైన కరకట్ట మార్గం వద్దకు వచ్చే సరికి ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకువెళ్లింది. వాహనం నడుపుతున్న వ్యక్తి అదుపు చేయడంలో విఫలమవడంతో కింద పడి రహదారి అంచులకు తగిలి తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రమాదాన్ని గమనించిన ఓ ట్రాన్స్‌జెండర్ క్షతగాత్రులకు సపర్యలు చేయడంతో పాటు, 108 వాహనానికి సమాచారం అందించారు. వెంటనే కొల్లూరు పీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తెనాలి జీజీహెచ్‌కు తరలించారు.

రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఎం.విజయ సునీత

తెనాలిరూరల్: రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డుల్లో రైతుల సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఎం. విజయసునీత చెప్పారు. స్థానిక సుల్తానాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డును శుక్రవారం ఆమె సందర్శించారు. యార్డు అంతటా పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలన చేశారు. యార్డులో నిమ్మ రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత మాట్లాడుతూ, ఇది రైతు ప్రభుత్వమని, రైతాంగ సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలోని ప్రతి మార్కెట్ యార్డుని రైతులకు ప్రయోజనకరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తెనాలి మార్కెట్ యార్డులో రైతులు తన దష్టికి తీసుకు వచ్చిన సమస్యలను పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని తెలియజేశారు. కమిషనర్ విజయ సునీత వెంట విజయవాడ జేడీ కాకుమాను శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ కార్యదర్శి రామ సుబ్బారావు, నిమ్మకాయల కమిషన్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు, రైతులు ఉన్నారు.



తెనాలి మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయసునీత

గల్లంతైన యువకుడిని కాపాడిన ఈతగాళ్లు

బాపట్లటౌన్: సూర్యలంక సముద్ర తీరంలో స్నానాలు చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి యువకుడు గల్లంతైన ఘటన మండలంలోని సూర్యలంక సముద్ర తీరంలో చోటుచేసుకుంది. బాపట్ల పట్టణం న్యూ షరాఫ్ బజార్ కు చెందిన అచ్యుత్ మహేష్ స్నేహితులతో కలిసి సూర్యలంక బీచ్‌లో స్నానం చేస్తున్నారు. అలలు ఒక్కసారిగా రావడంతో మహేష్ గల్లంతయ్యాడు. వెంటనే గమనించిన గజ ఈతగాళ్లు సముద్రంలోకి వెళ్లి వ్యక్తి ప్రాణాలు కాపాడి ఒడ్డుకు తీసుకువచ్చారు. యువకుడి ప్రాణాలు కాపాడిన మెరైన్ పోలీసులు, గజ ఈతగాళ్లను ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.



యయువకుడిని కాపాడి తీసుకొస్తున్న ఈతగాళ్లు

వృద్ధురాలికి గాయాలు

బాపట్లటౌన్: ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధురాలికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని వెదుళ్ల పల్లిలో చోటుచేసుకుంది. వెదుళ్లపల్లి గ్రామానికి చెందిన బొలగాని అచ్చెమ్మ ఈ నెల 1న పెన్షన్ తీసుకునేందుకు కుక్కలవానిపాలెం సచివాలయానికి వచ్చింది. తిరిగి వెళ్తుండగా బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో రోడ్డు దాటుతుండగా చీరాల నుంచి బాపట్ల వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు.. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మురుగును పూర్తిగా తొలగించండి

తెనాలిఅర్బన్: మురుగు కాల్వల్లో మురుగును పూర్తిగా తొలగించి పారుదల జరిగే విధంగా చూడాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న సూచించారు. పట్టణంలోని చెంచుపేటలో జరుగుతున్న మురుగు కాల్వల పూడికతీత పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. మురుగు పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మురుగు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మికతకు కృషి

రేపల్లె రూరల్: ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మికత అలవడేలా సమరసత సేవా ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు అన్నారు. పట్టణంలోని 1వ వార్డు సీతారాముల ఆలయంలో శుక్రవారం ధార్మిక సమితి సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఆగస్టులో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 5న తులసీదాస్ జయంతి సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం, 10న రెండవ శనివారం సత్సంగములు, బాల వికాస్ శిక్షణ తరగతులు, 15, 29 తేదీల్లో ఏకాదశి నగర సంకీర్తన, ధర్మరక్షా బంధన్ ఈ నెల 19 నుంచి 22వ తేది వరకు గ్రామాలలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆయా కార్యక్రమాలలో ధార్మిక సమితి సభ్యులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఫౌండేసన్ మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు, సభ్యులు శివయ్య, నాగేశ్వరరావు, కుటుంబరావు, వేణు, రమాదేవి, ధర్మ ప్రచారక్ మురళీకృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జంజనం హేమశంకరరావు

ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు



బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న పారిశుద్ధ్య కార్మికులు



పారిశుద్ధ్యం పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో శేషగిరిరావు

కర్లపాలెం: మండల కేంద్రం కర్లపాలెంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. గురువారం కర్లపాలెంలో పింఛన్ల పంపిణీ చేసేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించటం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఈవోపీఆర్డీ ఎ.ఎలీషా బాబు ఆధ్వర్యంలో కర్లపాలెంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు.

ఈవోపీఆర్డీ ఎలీషాబాబు, కార్యదర్శి పి.శ్రీనివాసరావు వీధుల్లో పర్యటించి పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది పిచ్చిమొక్కలు, కాలీ కొబ్బరి బొండాలు తొలగించి, బ్లీచింగ్ చల్లారు.

బలిజేపల్లిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు

బలిజేపల్లి(వేమూరు): వర్షా కాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవో శేషగిరిరావు ఆదేశించారు. మండలంలోని బలిజేపల్లి గ్రామంలో శుక్రవారం డ్రైడ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అంటు వ్యాధులు డయేరియా, మలేరియా, డెంగీని అరికట్టేందుకు పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సింధూ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులందరు భూసార పరీక్షలు చేయించాలి

వేమూరు: రైతులు మంచి దిగుబడులు సాధించాలంటే భూసార పరీక్షలు చేయించాలని జిల్లా వనరుల కేంద్రం, బాపట్ల సహాయ వ్యవసాయ సంచాలకుడు సయ్యద్ అక్తర్ హుస్సేన్ తెలిపారు. మండలం కేంద్రంలో రైతు సేవా కేంద్రం-1 వద్ద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సయ్యద్ అక్తర్ హుస్సేన్ మాట్లాడుతూ మంచి దిగుబడులు పొందడానికి కొన్ని సూత్రలు పాటించాలన్నారు. ఏరు వాక కేంద్రం బాపట్ల శాస్త్ర వేత్త డాక్టరు జె.రాధ కృష్ణ రైతులకు భూసార పరీక్షల విధానాన్ని వివరించారు. ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రినర్ బాల పాప ప్రకృతి వ్యవసాయంలో పాటించే పద్దతులను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం, బాపట్ల కో-ఆర్డినేటర్ ఆర్ మురళీధర్, ఏఓ చందోలు సునీత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సయ్యద్ అక్తర్ హుస్సేన్

సిరిపూడి పోస్టల్ బాధితులకు న్యాయం జరగాలి

రేపల్లె రూరల్: సిరిపూడి పోస్టల్ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షుడు సీహెచ్ మణిలాల్ కోరారు. పట్టణంలోని మంత్రి అనగాని సత్యప్రసాద్ క్యాంప్ కార్యాలయంలో టీడీపీ నాయకుడు అనగాని సత్యప్రసాద్, రూరల్ సీఐ మల్లికార్జునరావుకు శుక్రవారం పోరాట కమిటీ ఆధ్వర్యంలో పోస్టల్ బాధితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ పోస్టల్ ఖాతాదారులని మోసం చేసిన నిందితుడు ఓడుగు గోపీ మనోజ్ వర్మ, దీనిలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. న్యాయస్థానం ముందు లొంగిపోయినటువంటి నిందితుడుని పోలీస్ కస్టడీకి తీసుకుని బాధితులకు తిరిగి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కొంతమంది ఖాతాదారులకు ఎటువంటి పాస్ పుస్తకాలు లేకపోవటంతో డబ్బులు రావేమో ఆందోళన చెందుతున్నారని చెప్పారు. వారికి స్థానిక మంత్రి అనగాని సత్యప్రసాద్ భరోసా కల్పించి, జిల్లా యంత్రాంగంతో చర్చించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాట కమిటీ అధ్యక్షుడు ఎ.కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు కె.సాల్మన్ రాజు, సీకే నాగేశ్వరరావు, మల్లీశ్వరి, ఎల్. వెంకటేశ్వరమ్మ, పి.శివపార్వతి, పి.బాపమ్మ పాల్గొన్నారు.



అనగాని శివప్రసాద్, సీఐ మల్లికార్జునరావుకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

సమస్యలు పరిష్కరించాలి

బాపట్ల: బాపట్ల పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కాగిత యజ్రయ్య, కోకి రాఘవరెడ్డి పేర్కొన్నారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నిర్మల్‌కుమార్‌ను శుక్రవారం కలిసి, అభినందనలు తెలిపారు. పట్టణంలో నెలకొన్న సమస్యలను కమిషనర్ నిర్మల్‌కుమార్ దృష్టికి తెచ్చారు. ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, పార్టీ నాయకులు జోగి రాజా, మధు, రాజు, ఏడుకొండలు తదితరులు ఉన్నారు.



కమిషనర్‌ను అభినందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అనారోగ్యంతో వృద్ధుడి మృతి

బాపట్ల టౌన్: అనారోగ్యంతో ఉన్న ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుద్దరపు ప్రసాద్(70) అనారోగ్యంతో గురువారం కర్లపాలెం సెంటర్‌లోని సులభా కాంప్లెక్స్ సమీపంలో మృతి చెందినట్లు స్థానికులు సమాచారం ఇచ్చారని కర్లపాలెం పోలీసులు తెలిపారు. మృతుడు కొంతకాలంగా కర్లపాలెం సెంటర్‌లోని సులభా కాంప్లెక్స్‌లో పనిచేస్తూ అక్కడే ఉంటున్నాడన్నారు.

మృతుడు చీరాల చర్చ్ కాలనీలోని పద్మశాలీ కుటుంబానికి చెందిన వ్యక్తిగా ప్రాథమిక సమాచారం ఉందని, ఇతని వివరాలు తెలిసిన వారు 94407 96221 నంబరుకు సమాచారం అందించాలని కోరారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
బాపట్ల డివిజన్
95055 07638 (బాపట్ల)
90102 23706 (వేమూరు, రేపల్లె)
Office mail : sakshigntadvt@gmail.com